క్లుప్తంగా...

అవుషాపూర్‌లో ఘనంగా మేరా దేశ్.. మేరా మిట్టి



ఘట్‌కేసర్: అవుషాపూర్‌లో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో ఆదివారం నా దేశం నా మట్టి కార్యక్రమం నిర్వహించారు. అమర జవాన్ల జ్ఞాపకార్థం ఢిల్లీలో నిర్మించతలపెట్టిన అమృత్ కలశ్ కోసం గ్రామంలో వీధి వీధిన మట్టిని సేకరించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ కావేరి హాజరయ్యారు.

వెంకటసాయిఫేజ్-1లో అన్నదానం

ఘట్‌కేసర్: చౌదరిగూడ వెంకట సాయినగర్ ఫేజ్-1లో ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌అధ్యక్షుడు గుర్రాల పార్థీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. ఉప సర్పంచ్ మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ రాములుగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు



ఘట్‌కేసర్: బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భద్రారెడ్డి జన్మదిన వేడుకలు కొంపల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కొర్రెముల్ సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, జంగయ్యయాదవ్ ఆయనను శాలువాతో సత్కరించారు.

అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల



ఘట్‌కేసర్: ప్రభుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ బాధ్యుడు అరుణ్‌కుమార్, అంకుషాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గణేశ్ ముఖ్యఅతిథులుగా హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి పూజలు



హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ జేఎస్ఎన్ కాలనీలోని వినాయక మండపం వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానికులు హాజరై పూజలు నిర్వహించారు.

కార్పొరేటర్ల ప్రత్యేక పూజలు

బోడుప్పల్: మల్లయ్యనగర్‌లో శ్రీసిద్ధి వినాయక సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు పోగుల నర్సింహారెడ్డి, రాసాల వెంకటేశ్ యాదవ్ పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ చైర్మన్ మిట్టపల్లి సురేందర్‌రెడ్డి, అధ్యక్షులు మన్నెం ప్రవీణ్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, సతీష్, సురేష్, శేఖర్‌రెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్‌ని బోర్డును వెంటనే రద్దు చేయాలి

మల్లాపూర్: టీఎస్‌పీఎస్‌సీ కమీషన్ బోర్డును వెంటనే రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనితారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు గంధమల్ల శ్రీనివాస్ అధ్యక్షతన హైకోర్టు గ్రూప్-1 పరీక్షను రద్దు చేసినందుకు అభ్యర్థులకు అండగా ఆదివారం బీఎస్పీ నేతలు మల్లాపూర్ ఎలిఫెంట్ ఛౌరస్తాలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి గౌడ సుదర్శన్, జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ ,శ్రీహరి, జాన్జైజార్, పరమేష్, విజయ్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో కొత్త విధానం

- విద్యార్థుల హాజరు నమోదు ప్రక్రియలో మార్పు
- ప్రత్యేక యాప్‌తో ముఖ గుర్తింపు హాజరుకు కసరత్తు
- విద్యాశాఖ చేపడుతున్న ఈ ప్రక్రియతో బహుళ ప్రయోజనం
- గ్రేటర్‌తోసహా శివారు జిల్లాలలో వారంలో పూర్తికానున్న విద్యార్థుల వివరాల సేకరణ



సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు నమోదు ప్రక్రియలో మార్పు రానుంది. విద్యార్థుల ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం) అమలు కానుంది. ఇందుకు సంబంధించిన కసరత్తు ఇప్పటికే ప్రారంభమైంది. గ్రేటర్ తోసహా శివారు మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక యాప్ ద్వారా ఈ కార్యాచరణ మొదలు పెట్టారు.

నమోదు ప్రక్రియ

ముఖ చిత్రాలు తీసుకోవడం ఎలాగనే విషయమై జూమ్ ద్వారా ఉపాధ్యాయులు శిక్షణ పొందారు. ఇక నుంచి విద్యాశాఖకు కూడా కమాండ్ కంట్రోల్ రూం ఉంటుంది. పాఠశాల స్థాయిలో సేకరించిన వివరాలను దానికి అనుసంధానం కానున్నాయి. దీని వల్ల విద్యాశాఖ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిని సమీక్షించడం విద్యాశాఖ ఉన్నతాధికారులకు సులభతరం అవుతుంది. విద్యార్థుల ముఖ హాజరు వివరాల నమోదుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్(డీఎస్ఈ), పేషీయల్ రికన్జైజేషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) తో విద్యాశాఖ తయారు చేసిన యాప్‌తో ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ఫొటోలు తీసి వివరాలు అప్‌లోడ్ చేస్తున్నారు. ఉపాధ్యాయుల సెల్ ఫోన్లల్లో నమోదుకు అనువుగా ఉండేందుకు ప్రత్యేక యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్‌లో ఉంచారు. ఇప్పటికే ఈ విధానం ఆంధ్రప్రదేశ్ సహా ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. అక్కడ సత్ఫలితం రావడంతో తెలంగాణలోనూ అమలుకు శ్రీకారం చుట్టారు.

వివరాల సేకరణలో...

ప్రస్తుతం గ్రేటర్‌తోసహా శివారు జిల్లాలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరిస్తున్నారు. వారం రోజుల్లో ఇది పూర్తయితే తరగతి గదిలో ఉపాధ్యాయులు తమ స్మార్ట్ ఫోన్ కెమెరాను విద్యార్థుల మొహంపై చూపిస్తే చాలు.. ఎఫ్ఆర్ఎస్‌లోని కృత్రిమ మేధ విద్యార్థుల డేటాలోని చిత్రాలతో పోల్చుకుంటుంది. వెంటనే ఎంత మంది హాజరయ్యారు? ఎంత మంది గైర్హాజయ్యారనే వివరాలు నిక్షిప్తమవుతాయి. ఈ వివరాలు మొదలు జిల్లా, రాష్ట్ర అధికారులకు సంక్షిప్త సమాచారం రూపంలో పంపిస్తారు. వీలైనంత త్వరగా విద్యార్థుల ముఖ హాజరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని విద్యాశాఖాధికారులు అన్ని పాఠశాలలను ఆదేశించారు. ఒకసారి విద్యార్థుల డేటా నమోదు చేస్తే వారి భవిష్యత్తు చదువులు పూర్తయ్యేదాక ఇది ఉపయోగపడుతుంది. పాఠశాలల స్థాయి నుంచి దశల వారీగా ఇంటర్, డిగ్రీ, పీజీ స్థాయిల వరకు దీనిని.. ఆపై కొలువు అమలు పరిచే అవకాశం ఉంది.

బహుళ ప్రయోజనం

విద్యార్థుల హాజరు సులభంగా తెలియడమే కాదు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఎంత మంది చేస్తున్నారనేది తెలుసుకునే అవకాశం ఉంటుంది. బోగస్ విద్యార్థుల నమోదుకు అడ్డుకట్ట పడుతుంది.ప్రభుత్వం అందించే ఉచిత పథకాలు అర్హులైన విద్యార్థులకే అందుతాయి. విద్యార్థుల ప్రతిభ తెలిసిపోతుంది.మన ఊరు-మన బడి పురోగతి తెలుస్తుంది. ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధులు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అనేది కూడ తెలిసిపోతుంది.

భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు



జవహర్‌నగర్‌లో పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీనగర్‌లో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ చామకూర మహేందర్‌రెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో అన్నదానం చేస్తున్న చామకూర మహేందర్‌రెడ్డి

పంచాయతీ కార్యాలయం ప్రారంభం

మేడ్చల్: గౌడవెల్లి పంచాయతీ కార్యలయం మొదటి అంతస్తు పనులను సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ పెంటమ్మతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో రూ. 20 లక్షలతో చేపడుతున్న పనులకు ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సదానంద్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, శివకుమార్, గణేశ్‌యాదవ్, ప్రభాకర్‌ముదిరాజ్, కోఆప్షన్ సభ్యులు గోపాల్ పాల్గొన్నారు.



గౌడవెల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ సురేందర్‌ముదిరాజ్

గ్రూప్-1 పరీక్ష రద్దుపై ఏబీవీపీ నిరసన

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నగర శాఖ ఏబీవీపీ ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్-1 పరీక్ష ప్రభుత్వ నిర్లక్ష్యంతో మళ్లీ రద్దయినందుకు కూకట్‌పల్లి బస్ స్టాప్ వద్ద ఆదివారం టీఎస్‌పీఎస్‌సి చైర్మన్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ కమిటీ మెంబర్ సునీల్, ఎస్ఎఫ్‌డీ కో-కన్వీనర్ గోపాల్, నగర కార్యదర్శి ఆకాష్, నగర ఉపాధ్యక్షులు భరత్‌రెడ్డి, మోక్ష, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ముగిసిన వర్క్‌షాప్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో జరుగుతున్న అధ్యాపకుల వర్క్‌షాప్‌లో సినీ నటుడు కేవీ ప్రదీప్ పలు అంశాలపై ఉపన్యసించారు. ఆదివారం క్యాంపస్‌లోని సీఎఫ్ఆర్డీ (రౌండ్ బిల్డింగ్)లో మూడు రోజులుగా జరుగుతున్న వర్క్‌షాప్ ముగిసింది. ముగింపు కార్యక్రమానికి సీఎఫ్ఆర్డీ డైరెక్టర్ బూర్గుల సందీప్త అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రదీప్ హాజరై మాట్లాడారు. అనంతరం వర్క్‌షాప్‌కు హాజరైన అధ్యాపకులకు సర్టిఫికెట్లు అందజేశారు.

అమ్మానాన్న అనాథ ఆశ్రమం ప్రారంభం



పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని అన్నానగర్‌లో అమ్మానాన్న అనాథ సేవా ట్రస్ట్ ఆశ్రమాన్ని 7వ వార్డు కౌన్సిలర్ ఆకిటి శైలజ బాల్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వృద్ధులకు ఆశ్రయం కల్పించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులు అభినందనీయులన్నారు. ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

రిటైర్డ్ ఉద్యోగి అదృశ్యం

కుషాయిగూడ: ఇంటి నుంచి బయటకు వెళ్లిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి కనిపించకుండా పోయిన సంఘటన ఆదివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన మేరకు.. ఈస్ట్‌గోదావరి, అమలాపురానికి చెందిన మట్టబర్తి దుర్గప్రసాద్ (67) రైల్వే రిటైర్డ్ ఉద్యోగి. ఎవరూ లేక పోవడంతో ఒంటరిగా జీవిస్తున్నాడు. అనారోగ్యం కారణంగా గత మూడు నెలల క్రితం కాప్రా, రాజరాజేశ్వరీ కాలనీలో ఉంటున్న చెల్లెలు నీరజ ఇంటికి వచ్చి వైద్యం చేయించుకుంటున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన బావ, చెల్లెలు దుర్గప్రసాద్ ఆచూకీ కోసం తెలిసిన చోటల్లా వెతికారు. ఫలితం లేక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

స్వచ్ఛ భారత్ ఆరోగ్య భారత్ ప్రతిజ్ఞ



మేడ్చల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న కమిషనర్ త్రిల్లేశ్వర్, కౌన్సిలర్లు

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ 14, 15 వార్డులో కమిషనర్ త్రిల్లేశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్చతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీని శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం స్వచ్ఛ భారత్ ఆరోగ్య భారత్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలోకౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణ యాదవ్, అధికారులు రాంచందర్, శంకర్, మునిసపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్ద పీట : మంత్రి మల్లారెడ్డి



మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

బోడుప్పల్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ఆయన ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుధ్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద మైనార్టీ ముస్లిం మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్‌గౌడ్, చీరాల నర్సింహ్మా, కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్నగౌడ్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌శాశ్వత భవన నిర్మాణానికి మంత్రి హామీ

బోడుప్పల్: వీరారెడ్డినగర్ కాలనీలోని సీనియర్ సిటిజన్స్ శాశ్వత భవనం కొరకు కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి హామీ ఇచ్చినట్లు వీరారెడ్డి నగర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిబాబ, కార్యదర్శి చంద్రారెడ్డి వెల్లడించారు. బోడుప్పల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ శాశ్వత భవనం లేదని పలుమార్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి ఈనెల 27వతేదీన శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కోశాధికారి యాదిరెడ్డి, సభ్యులు వలివేటి రాధకృష్ణ, విశ్వనాథ్, వెంకట్‌రెడ్డి, శంకరయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సీనియర్‌సిటిజన్స్

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మేడ్చల్: రావల్‌కోల్ గ్రామానికి చెందిన పలువురు ఇతర పార్టీ నాయకులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి మల్లారెడ్డి వారికి కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, వైస్ ఎంపీపీ వెంకటేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్‌యాదవ్ పాల్గొన్నారు.



సీసీ కెమెరాల ప్రారంభం

జీడిమెట్ల: సీసీ కెమరాలు నేరాల నియంత్రణలో ఎంతగానో ఉపయోగపడతాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. చింతల్‌లోని శ్రీనివాస్‌నగర్‌లో కాలనీ వారు ఏర్పాటు చేసిన 24సీసీ కెమెరాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ... ప్రతి కాలనీలో అసోషియేషన్ వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ పవన్, కాలనీ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కుషాయిగూడ: మధుర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం కుషాయిగూడ గోపి మోమెరియల్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ క్యాంపులో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆరోథ్‌పెడిక్, పీడియాట్రిక్స్, గైనకాలజీ, ఆప్తమాలజీలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే కంటి పరీక్షలు కూడా చేశారు. అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు, ఆపరేషన్‌లు అవసరమైన వారిని గుర్తించి ఆపరేషన్ చేయించేందుకు కూడ ఏర్పాట్లు చేశారు. కుషాయిగూడ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన రోగులకు కిమ్స్ ఆసుపత్రికి చెందిన వైద్యులు పరీక్షించి తగిన సూచనలు, సలహాలు చేయడంతో పాటుగా మందులు అందజేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి కూడ ఉచితంగా చేయించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కాసుల పోచయ్యగౌడ్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు సాయివికాస్‌నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్‌తో కలిసి చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 11వ వార్డు ఎస్‌వీనగర్‌లోని గణేష్ మండపంలో చైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సిల్వర్ ఓక్స్ స్కూల్‌లో 'ఆర్ట్ ఆఫ్ గివింగ్'

దుండిగల్: బాచుపల్లిలోని సిల్వర్ ఓక్స్ స్కూల్ ఆవరణలో ఆదివారం «సిల్వర్ ఓక్స్ స్ట్రీట్ స్టోర్» పేరిట చారిటబుల్ పాపప్ ఈవెంట్‌ను నిర్వహించారు. విద్యార్థులు తాము ఉపయోగించని అనవసరమైన వస్తువులు, పుస్తకాలు, బొమ్మలు, బట్టలు, స్కూల్ బ్యాగులు, బూట్లు తదితర వస్తువులను సేకరించి ఈ స్టోర్ లో నిరుపేదల కోసం ఉంచారు. దీంతో చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన పలువురు తమకు నచ్చిన వస్తువులను తీసుకువెళ్లారు. చిన్న వయస్సు నుంచే «ఆర్ట్ ఆఫ్ గివింగ్»ను ప్రోత్సాహించడమే ఈ మిషన్ లక్ష్యమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

అల్వాల్: అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి అహ్మద్‌గూడకు చెందిన రౌతు స్వప్నకు తెలంగాణ ప్రతభుత్వం ఇటీవల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కెటాయించిదని దానికి ఆమె మర్రి రాజశేఖర్‌రెడ్డికి ఆదివారం కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్, చంద్రకళ తదితరులు ఉన్నారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో శ్రమదానం



ఘట్‌కేసర్: జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవంలో భాగంగా అవుషాపూర్‌లో సర్పంచ్ కావేరి ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయం వీధిలోని రోడ్డును చెత్త చెదారం లేకుండా శుభ్రం చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునిత, నాయకులు సదనందరెడ్డి, మశ్చేందర్ రెడ్డి, ప్రభాకర్, సాయి, సందీప్ పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బాలరత్నం



ఘట్‌కేసర్: ఎదులాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బాలరత్నం ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ముదిరాజ్ సంఘం కార్యాలయంలో మాజీ అధ్యక్షుడు నర్సింగ్ రావు ముదిరాజ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణముదిరాజ్, ఉపాధ్యక్షులుగా పాండుముదిరాజ్, మల్లేశ్‌ముదిరాజ్, సహాయ కార్యదర్శులుగా రమేశ్‌ముదిరాజ్, బాలేశ్ ముదిరాజ్, కోశాధికారిగా చిరంజీవిముదిరాజ్, కార్యవర్గ సభ్యులుగా భాలయ్య, శ్రీరాములు ఎన్నుకున్నారు.